కేంద్ర బడ్జెట్‌పై నిరసన



నిరసన తెలియజేస్తున్న సీపీఎం నాయకులు

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం జరిగిందంటూ శుక్రవారం దుగ్గిరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ ఏ ఒక్క ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదని, వ్యవసాయాన్ని ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు, కార్పొరేట్లకు మాత్రమే ప్రయోజనం కలిగించేలా బడ్జెట్‌ను రూపొందించారని వ్యాఖ్యానించారు. ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, ఎంపీలు ఎమ్మెల్యేలు వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, నాయకులు వి.సాంబశివరావు, ఎన్.యోగేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, బి.అమ్మిరెడ్డి, ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగం కావాలి

- అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి
- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)
- ఎమ్మెల్సీ హనుమంతరావుతో కలిసి సమీక్ష

మంగళగిరి: నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అధికారులకు సూచించారు. నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి నగరపాలక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ నగరంలో చేపట్టిన పలు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఎప్పటికప్పుడు అధికారులు కూడా పరిశీలించాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చిన కాకాని వద్ద చేపట్టిన రహదారి నిర్మాణ పనులతోపాటు పాత బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ చేనేత భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. తెనాలి రక్షిత మంచినీటి పథకం వద్ద జరుగుతున్న స్విమ్మింగ్ పూల్, స్కేటింగ్ రింక్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నగరంలో జరుగుతున్న తాగునీటి పైపులైను నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, రానున్న వేసవి నాటికి నగర పరిధిలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో కమిషనర్ యు శారదాదేవి, డీఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టిడ్కో లబ్ధిదారులకు గృహ అనుమతి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు



పెద కోనేరు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)

టిడ్కో లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాల అందజేత

నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో పలువురు టిడ్కో లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ సాంకేతిక కారణాల వల్ల ఇళ్ల పట్టాల మంజూరులో కొంత మంది లబ్ధిదారులకు జాప్యం జరిగిందని, అధికారులు వాటిని పరిష్కరించడంతో 22 మంది లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ యు.శారదాదేవి తదితరులు పాల్గొన్నారు.

పెద కోనేరు అభివృద్ధి పనుల పరిశీలన

నగరంలోని లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానానికి చెందిన పెద కోనేరు (కల్యాణ పుష్కరిణి) అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దేవస్థాన ఈఓ అన్నపురెడ్డి రామకోటిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ పెద కోనేరులో పేరుకుపోయిన పూడిక తొలగింపు పనులు త్వరగా పూర్తి చేసి ప్రహరీ, మెట్ల నిర్మాణ పనులతోపాటు కోనేరులోని ఆంజనేయ స్వామి దేవస్థాన పునర్నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. ఏదేమైనా రానున్న నృసింహుని బ్రహ్మోత్సవాల నాటికి కోనేరు అభివృద్ధి పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలనే కృతనిశ్చయంతో ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఓవర్‌హెడ్ ట్యాంకుల శుభ్రం



పోలకంపాడులో ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను శుభ్రం చేస్తున్న కార్పొరేషన్ సిబ్బంది

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో పలుచోట్ల కార్పొరేషన్ వాటర్ వర్క్ సిబ్బంది శుక్రవారం ఓవర్‌హెడ్ ట్యాంకులు శుభ్రం చేశారు. నెలకు ఒకసారి కార్పొరేషన్ పరిధిలోని అన్ని ఓవర్‌హెడ్ ట్యాంకులను ఖాళీ చేసి బ్లీచింగ్ వేసి శుభ్రం చేస్తున్నట్టు వాటర్ వర్క్స్ ఇన్‌చార్జి వెంకటరెడ్డి తెలిపారు. పోలకంపాడు, ముగ్గురోడ్డు, మహానాడు, బోసుబొమ్మ సెంటర్, బ్రహ్మానందపురం తదితర ప్రాంతాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేసినట్టు ఆయన తెలిపారు.



బాలికపై యువకుడి లైంగిక దాడి

తెనాలి రూరల్: బాలిక(11)పై ఏడాదిగా లైంగిక దాడికి పాల్పడుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టణానికి చెందిన ఓ మహిళ సుమారు ఏనిమిదేళ్ల క్రితం తన భర్తతో విడిపోయి ఇక్కడి ఉప్పుబజారుకు చెందిన మరో వ్యక్తితో సహజీవనం చేస్తోంది. సహజీవనం చేస్తున్న వ్యక్తికి అప్పటికే భార్య మృతి చెందింది. కుమారుడు సతీష్ చంద్ర(ప్రస్తుతం 21 ఏళ్ల వయసు) ఉన్నాడు. వీరు నలుగురు కలసి ఉప్పుబజారులోని సొంత ఇంటిలో నివసిస్తున్నారు. బాలికకు జనవరిలో తీవ్రమైన కడుపునొప్పి వచ్చింది. గమనించిన తల్లి కొత్తపేటలోని ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు బాలిక ఏడు నెలల గర్భిణి అని చెప్పడంతో విషయం బయటపడింది. వైద్యుల సూచన మేరకు గుంటూరు సమగ్ర వైద్యశాలకు తీసుకెళ్లింది. సతీష్‌చంద్ర తనపై సుమారు ఏడాదిగా లైంగికదాడికి పాల్పడుతున్నట్లు బాలిక తల్లికి చెప్పినట్టు తెలిసింది.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తోపుడు బండ్ల అందజేత

మంగళగిరి: రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో పలువురు చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేశారు. నగరంలోని నిడమర్రు రోడ్డు మహాలక్ష్మి గార్డెన్స్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి రోటరీ అంతర్జాతీయ డైరెక్టర్ మహేష్, అంతర్జాతీయ నాయకులు ప్రశాంత్ జానీ, రవి వడ్లమాని, రోటరీ జిల్లా 3150 గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చిరు వ్యాపారులకు సుమారు రూ. 23 లక్షల విలువైన 200 తోపుడు బండ్లను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రోటరీ అంతర్జాతీయ డైరెక్టర్ మహేష్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి, రోటరీ హైదరాబాద్ డెక్కన్, రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో చిరు వ్యాపారుల ఆర్థిక స్వావలంబన కోసం తోపుడు బండ్లు అందజేయడం అభినందనీయమని కొనియాడారు. రోటరీ సంస్థల ద్వారా కొంత మంది కలిస్తే ఎంతో మందికి ఉపాధి కల్పించవచ్చునన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షుడు త్రిపురమల్లు సతీష్, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, కోశాధికారి గాజుల శ్రీనివాసరావు, ఎస్ వెంకటేశ్వరరావు, మీడియా కో–ఆర్డినేటర్ రావుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



తోపుడు బండ్లును ప్రారంభిస్తున్న రోటరీ అంతర్జాతీయ డైరెక్టర్ మహేష్

11,12 తేదీల్లో గుంటూరు జిల్లా బాలోత్సవం



బాలోత్సవం పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, బోసుబాబు, రామ్‌మోహనరావు, ప్రసాద్ తదితరులు

గుంటూరుఎడ్యుకేషన్: విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈనెల 11,12 తేదీల్లో గుంటూరులోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య పాఠశాల వేదికగా నిర్వహిస్తున్న గుంటూరు జిల్లా బాలోత్సవాన్ని విజయవంతం చేయాలని బాలోత్సవం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు కోరారు. శుక్రవారం బ్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో గుంటూరు జిల్లా బాలోత్సవం–పిల్లల పండుగ–2023 పోస్టర్లను ఆవిష్కరించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ 23 అంశాల్లో నిర్వహిస్తున్న బాలోత్సవ్‌లో 4,5,6,7 తరగతుల విద్యార్థులకు జూనియర్, 8,9,10 తరగతులకు సీనియర్ విభాగాల్లో పోటీలు ఉంటాయని వివరించారు. ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనేందుకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని, ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాలోత్సవ్ కన్వీనర్ ఎం. బోసుబాబు, జి.వెంకటరావు, చావా శ్రీనివాస్, ఇ.అనిల్‌కుమార్, బి.శంకర్‌సింగ్, ఉప్పాల రామమోహనరావు, పి.అనంత లక్ష్మి, ఆర్.స్వాతి, టీఆర్ చాందిని, ఎం.ఉదయ్‌భాస్కర్, జోజిబాబు, ఇ.ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహిత మృతి కేసులో భర్త, అత్తమామల అరెస్ట్

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కొలనుకొండలో నివాసం ఉండే ఓ వివాహితను హింసించి, ఆమె మృతికి కారణమైన భర్తను, అత్తమామలను తాడేపల్లి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచారు. సీఐ శేషగిరిరావు శుక్రవారం కేసు వివరాలను వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం .. కొలనుకొండకు చెందిన ఇసుకపల్లి బాజిబాబుకు మెల్లెంపూడికి చెందిన సాధన(19)కి ఆరు నెలల క్రితం వివాహమైంది. సాధనను పెళ్లయిన దగ్గర నుంచి భర్త బాజిబాబు, అత్తమామలు మేరి, తంబి వేధింపులకు గురిచేశారు. జనవరి 14న జరిగిన ఘర్షణలో ఆమె నైటీకి కట్టి పొయ్యిలోని మంటలు అంటుకోవడంతో 80 శాతం శరీరం కాలిపోయింది. ఆమెను చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రమాదవశాత్తు ఈ ఘటన జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తహసీల్దార్ సమక్షంలో సాధనను విచారించగా తన భర్త, అత్తమామల వల్లే ఇలా జరిగిందని తెలియజేసింది. అనంతరం సాధన మృతి చెందింది. సాధన ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా భర్త ఇసుకపల్లి బాజిబాబు అత్త, మామలు మేరి, తంబిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు సీఐ శేషగిరిరావు తెలిపారు.

భూ రికార్డుల స్వచ్ఛీకరణకు రైతులు సహకరించాలి

ఫిరంగిపురం: మండలంలో భూ రికార్డుల స్వచ్ఛీకరణ పది శాతం పూర్తయినట్లు తహసీల్దార్ పద్మనాభుడు శుక్రవారం తెలిపారు. సుమారు 32వేల ఎకరాల భూమి ఉండగా దానిలో ఇప్పటి వరకు పదిశాతం ఎఫ్ఎల్‌పీవోఎల్ఆర్(ఫీల్డ్ లెవల్ ప్యూరిటీ ఆఫ్ ల్యాండ్ రికార్డు) పూర్తి అయినట్లు చెప్పారు. భూమికి సంబంధించిన రైతులకు సిబ్బంది రెండురోజులు ముందుగానే తెలియజేస్తున్నారని వారితోపాటు యజమాని వివరాలు, ఆధార్, ఫోన్ నంబర్, సర్వే నంబర్లును తీసుకుని వచ్చినట్లయితే ఆ వివరాలు వీఆర్వోలు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. కొందరు రైతులు అందుబాటులో లేనందువల్ల వారి వివరాలు నమోదు చేయడం ఆలస్యమవుతుందని చెప్పారు. కుటుంబంలోని వారు మరణిస్తే మరొకరి పేరు నమోదు చేయించుకునేందుకు వీలవుతుందని వెల్లడించారు. భూమి కొనుగోలు చేసి రికార్డుల్లో ఎక్కించుకున్నా, హద్దులు తేడాలు ఉన్న వాటిని ఈ సమయంలో మార్పు చేసుకునేందుకు వీలు ఉంటుందన్నారు.



వివరాలు నమోదు చేస్తున్న వీఆర్వో సునంద, సిబ్బంది

సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో 'శ్రీమేధ' ప్రభంజనం



విద్యార్థులతో అన్నా నందకిషోర్, శ్రీలక్ష్మి

గుంటూరు ఎడ్యుకేషన్: ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) శుక్రవారం ప్రకటించిన సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు అఖిల భారత స్థాయిలో అత్యుత్తమ మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత సాధించినట్లు సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు. బ్రాడీపేటలోని శ్రీమేధ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నందకిషోర్ మాట్లాడుతూ తమ విద్యార్థి బి.ఫణీంద్ర 400 మార్కులకు గాను 354 సాధించినట్లు తెలిపారు. అదే విధంగా డి.సత్యసాయి దుర్గ 342, ఏ ఉమేష్ 322, ఎండీ అసద్ 317, షేక్ నజీరుద్దీన్ 310, బి.లక్ష్మీ లహరి 310, బి.థెరీసా పూజిత 306 వంటి టాప్ మార్కులు సాధించారని వివరించారు. సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించేందుకు శ్రీమేధ అధ్యాపక, అధ్యాపకేతర బృంద సహకారం ఎంతగానో ఉందని అన్నారు. సీఏ ఫౌండేషన్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సీఏ ఇంటర్ తరగతులతో పాటు ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు తరగతులు ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను నందకిషోర్‌తో పాటు సంస్థ డైరెక్టర్ అన్నా శ్రీలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – దేవాదాయ ధర్మాదాయశాఖ

శ్రీ మాడిశెట్టి మహా లక్ష్మమ్మ మరియు గార్లపాటి రంగమ్మ గార్ల ధర్మసత్రము, ఏటుకూరు గ్రామము, గుంటూరు రూరల్ మండలము & పట్టణము, గుంటూరుజిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్, సీల్డ్ టెండర్ - కమ్ - బహిరంగ వేలము పాట ప్రకటన

[illegible] సర్వే నెం: 236/1A1 [illegible] Rc No:M2/14021(32)/3/2019 తేది. 02-04-2019 [illegible] 11 [illegible] 15-02-2023 [illegible] 11-00 [illegible] https://www.tender.apeprocurement.gov.in [illegible] సెల్ : 9440525174

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్ఎసిపిసి, గుంటూరు, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ యశోద కృష్ణారావు, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం.70930 53666; ఆస్తి తనిఖీ కొరకు : 96032 88555.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] SARFAESI చట్టం 2002 [illegible] సెక్షన్ 13(4) [illegible] తేది.02.12.2022న [illegible] (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" [illegible]

రుణగ్రహీత: శ్రీ ప్రత్తిపాటి విద్యాసాగర్, తండ్రి : రామకోటయ్య, డోర్ నెం.22-13-913, [illegible] గుంటూరు - 522007, డిమాండ్ నోటీసు తేది:01-10-2022

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.01-10-2022 నాటికి రూ.35,76,117/- + [illegible]

షెడ్యూల్ ఆస్తి వివరములు: [illegible] శ్రీ ప్రత్తిపాటి విద్యాసాగర్, తండ్రి : రామకోటయ్య గారికి చెందిన ఆస్తి: [illegible] (కొరిటెపాడు [illegible] నెం.4351/2014, తేది.12-06-2014 ప్రకారం)

రిజర్వు ధర : రూ.29,66,000/- ధరావత్తు : రూ.2,96,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 06-03-2023 సమయం : ఉ॥ 11.00 గంట నుండి మ॥ 12.00 గంటల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:04-02-2023 నుండి 04-03-2023 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ధరావత్తు చెల్లించుటకు చివరి తేది మరియు సమయం: తేది:04-03-2023 సా॥ 04.00 గంటల వరకు

[illegible] IFS Code: SBIN0005256, [illegible] Branch Parking A/c with INB

[illegible] https://www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices [illegible] https://www.bankeauctions.com [illegible]

తేది: 01-02-2023, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట.Gnt 8008145999

■ ఆంధ్రా,SV యూనివర్శిటీ నుండి ఇంటర్ పాసైన వారు 3సం॥రాలలో BSc, BCom, BAలకు PG (All) ను డైరెక్ట్ 10th, ఒకేసం॥లో ఇంటర్.14.03.24కి పొందుటకై, శ్రీ సత్య సూర్య కాలేజీ, గుంటూరు 9848446079

COACHING

■ ఏపీపీఎస్సీ గ్రూప్-1,2,4, ఎస్సై, కానిస్టేబుల్, పంచాయతీ సెక్రటరీ వంటి పోటీ పరీక్షలకు ఇంటెన్సివ్ కోచింగ్ ఇవ్వబడును. నలంద కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట, గుంటూరు. 9440181403

SPOKEN ENGLISH

■ కేవలం 30రోజుల్లో తేలికైన పద్ధతుల ద్వారా గ్రామర్‌తో సహా పూర్తిగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. కంప్యూటర్ బేసిక్స్ కూడా పూర్తిగా నేర్పబడును. హోమ్ ట్యూషన్స్ చెప్పబడును. నలంద కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట, గుంటూరు. 9440181403

REAL ESTATE

■ గుంటూరు–చిలకలూరిపేట హైవే దగ్గరగా చిన కొండ్రుపాడు గ్రామం దగ్గర 114గజాల ప్లాటు కేవలం రూ.5,13,000/- మాత్రమే. వాయిదాల పద్ధతి కలదు. 9848724580, 7278545329

■ 1 సెంటు 30 వేలు 1చ॥గ 610రూ, 25సెంట్ల భూమిలో 100 ఎర్రచందనం మొక్కలతో కేవలం 7.50 & 8.50లక్షలు పట్టాదారు పాసు పుస్తకం కలదు. 10సం॥లకు సుమారు కోటి రూపాయలు పైనే ఆదాయం. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9908188888

PLOT FOR SALE

■ న్యూ వెంచర్ : 100గ॥లు ఫ్రీ, ఎకరం 16లక్షలు 400 శ్రీగంధం చెట్లుపై అధిక ఆదాయం. రోడ్డుకు దగ్గరలో 1ఎ & 1/2 ఎర్రచందనం కలవు. 8801803889

TO-LET COMMERCIAL

■ గుంటూరు శ్యామలనగర్ 1వలైను నందు 75 సెంట్లు కల్గిన గోడౌన్ అద్దెకు కలదు. షోరూమ్స్,ఏవిధమైన గోడౌన్స్‌కు అనుకూలం కావలసినవారు సంప్ర॥ 9490820214

RENT

■ For Rent Pattabipuram, 3rd Cross Left Side, 3 BHK Plot 201 Incl Car Parking, Relax, Cont : 9436388058.

SERVICES

ASTROLOGY

■ ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ఆన్‌లైన్ నేర్పబడును. తేది.12-02-23, ఫోన్: 99666 66659, www.icasindia.org

BUSINESS OFFER

■ ఒక సరైయిన రోజువారి ఆదాయ అవకాశం. కేవలం అతి తక్కువ పెట్టుబడితో ఒక మంచి ప్రయత్నం ఇప్పుడే ప్రారంభించండి. Dont Miss. సంప్ర॥ 7193987988

■ మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము, అలాగే ఏజెంట్లను కూడా ఆహ్వానిస్తున్నాము. ఫోన్ : 9092692403

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥ 96590 57777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు అన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

MARRAIGE SERVICES

■ మేరీ రోజ్ మ్యారేజ్‌బ్యూరో వారి ద్వారా అన్ని కులాల వారికి వివాహ సంబంధములు చూడబడును. కావలసినవారు ఫోటో బయోడేటా వాట్సాప్ నెంబర్‌కు పంపండి. 9110363788, 9966006530

WANTED

■ గుంటూరు అమరావతి రోడ్డులో డాక్టర్స్ ఫ్యామిలీకి ఇంటిపని మరియు బేబిని ఓపికగా చూసుకొనుటకు పనిమనిషి కావలెను. మంచి జీతం సంప్ర॥ 9908984515, 7981988172

■ Need Recovery Executives and Telecallers Age-21+ Guntur Local Candidates only Freshers only. Salary: 9000 & 12,000. Cell: 9959907895

■ ప్రముఖ రియల్ ఎస్టేట్స్ వారికి టెలికాలర్స్ మరియు మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి కలిగిన యువతీ/యువకులు కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9818889846

■ గుంటూరు గోరంట్ల మెయిన్ రోడ్డులోని ఇంటర్‌నెట్ & జిరాక్స్ షాపు నందు పని చేయుటకు అనుభవం గల M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం. 9581111876

■ వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. వసతి మరియు భోజనం కల్పించబడును. జీతం పనినిబట్టి 10,000 నుండి 13,000 వరకు ఇవ్వబడును. హాస్టల్ మైండ్స్, 3/11, బ్రాడీపేట, గుంటూరు. 8008556088

■ గుంటూరు అరండల్‌పేట 1వలైనులోని ప్రముఖ బార్ అండ్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు కొట్టిస్, వెయిటర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + భోజన వసతి. సంప్ర॥ 97034 44414

■ నరసరావుపేటలోని ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్ నందు పనిచేయుటకు కంప్యూటర్ టైపు నందు అనుభవం గల యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. అ:ఇంటర్, డిగ్రీ 9052244666

■ లక్ష్మీపురం షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ గరల్స్ కావలెను. అర్హత: 10th పాస్, జీతం: 10,000/- మొదలు. 9505877888, 9989645457

■ గుంటూరు, చిలకలూరిపేటలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. శాలరీ: 15,000 నుండి 30,000/-. 6305481560, 7013873164

■ ప్రముఖ కంపెనీ నందు నరసరావుపేటలో పని చేయుటకు M/F కావలెను. అర్హత: 7th-డిగ్రీ (పాస్ / ఫెయిల్) వయస్సు: 30సం॥లోపు, జీతం: 10-30 వేలు. 8977771666, 7780616752

■ గుంటూరులోని ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు ఆఫీస్ బాయ్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం కలదు. సంప్ర॥ 7330614444

■ Teja Media is looking for female office assistants and anchor's graduate communication skills and computer knowledge is must 7382472349, tejamedia.hr@gmail.com

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227

■ MPRM పాలిటెక్నిక్ నడికుడి కాలేజిలో ఫ్యాకల్టీ పోస్ట్ కొరకు B.Tech (ECE & EEE) ఫ్రెషర్స్ కావలెను. వివరాలకు ఫోన్ : 9908211740, 9440261545, 8096555300

■ ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీలలో 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉన్న వారికి మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీసు వర్క్. 9963255441

■ గుంటూరు & తెనాలి నందు గల ప్రముఖ కళాశాలలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ & లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ & MLT బోధించుటకు ఫ్యాకల్టీ కావలెను. 9182173359, 8885999177

■ గుంటూరు చౌడవరంలో శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమములో వున్న ఆంజనేయ, రాజరాజేశ్వరి, వినాయక స్వాముల దేవాలయము నందు సేవ చేయుటకు పూజారులు కావలెను. పారితోషికముతోపాటు వసతి, పిల్లలకు ఉచిత విద్య తదితర సౌకర్యములు కలవు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి భక్తులకు ప్రాధాన్యత. గోపికృష్ణ. 9848514546

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. అర్హత: 6-ఇంటర్, శాలరీ: 8000-12,000, టైం: 9.30-5.30. సంప్ర॥ 8886913051

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ ప్రముఖ సంస్థ లో పనిచేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్లు, టెలికాలర్స్ DTP ఆపరేటర్లు మహిళ/పురుషులు కావలెను. జీతం+ అలవెన్సులు కలవు. 8639578021

■ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ కావలెను. వెహికల్ ట్రాన్స్ పోర్ట్ మరియు మెయిన్‌టెనెన్స్ అనుభవం ఉండవలెను. RTO ఆఫీస్, లైసెన్స్ రెన్యూవల్స్ గురించి తెలిసి ఉండవలెను. జీతం:రూ.20,000. 8978480430

■ విజయవాడ గుంటూరులోని శ్రీమంతుల ఇండ్లలో పేషంట్స్‌ను చూసుకొనుటకు ఆడ, మగ స్టాఫ్ కావలెను. జీ: 15,000/- 25,000/- ఫ్రీ ఫుడ్ + రూమ్. సం॥ 6309095202, 8332442511

■ Intel High School, Perecharla Wanted Natural Science teachers to teach 8th & 9th Classes part time. Salary Rs. 4k-5k per hour. 9908098073

■ మార్టూరు శ్రీ శారదానికేతన్ పబ్లిక్ స్కూల్ నందు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్ 1 అడ్మినిస్ట్రేటివ్ (HR)1 వంట మనిషి 1, వంట అసిస్టెంట్-1 వెంటనే కావలెను ✆ 91004 63824, 85001 44199

■ అభ్యర్థులు కావలెను. ప్రముఖ కంపెనీ ఆర్గానిక్ ఎరువులు, పురుగు మందులు మార్కెటింగ్ చేయుటకు ఏరియా సేల్స్ మేనేజర్, సేల్స్ ఆఫీసర్స్ కావలయును. మిర్చి పంటల మీద అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వెంటనే సంప్రదించండి. Shiva Organics, Andhra Pradesh ✆ : 99123 55588

■ గుంటూరు పట్టణ వివాహిత మహిళలకు రిలయన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లేడీస్ బ్రాంచ్‌లో ఉద్యోగ అవకాశం. ఖాళీలు 12, Q: డిగ్రీ, A: 28-35 సం॥. సంప్ర॥ ✆ 86390 88896, 93483 66867

■ మారం వెంకారెడ్డి రియల్ ఎస్టేట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు నందు పని చేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం కలిగిన Marketing Managers కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెం: ✆ 80744 32717, 98490 00878.

■ Wanted Field Executives to work in Banking sector. Good Salary + Incentive + Petrol Allowance. Contact time : 10 am to 6 pm. Ph : 79013 33864

■ Wanted Receptionists, Accountants (B.Com), Clerks & Supervisors. Qlf: Any Degree, Fluency in English & Telugu, Computer Skills. Contact: Sri Mathrudevi Viswa shanthi Ashram, Penchalakona, Rapuru (M), SPSR Nellore Dist. Ph: 97051 86006. Email Resume to: smvatrust12@gmail.com

■ ఇంట్లోనే వుంటూ ఇంటిపని, వంటపని చేయుటకు ఏ బాదరబందిలేని నమ్మకమైన ఆడవారు కావలెను. ✆ 91608 35559, 78158 35561

■ కాపీ రైటర్స్ కమ్ ప్రూఫ్ రీడర్స్ కావలెను. MA ఇంగ్లీష్/ MA తెలుగు, తెలుగు టూ ఇంగ్లీష్, ఇంగ్లీష్ టూ తెలుగు ట్రాన్స్‌లేషన్ ఎబిలిటి, అర్హత ఆసక్తి ఉన్నవారు రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

■ చీరాలలోని టిప్‌టాప్ డ్రైక్లీనర్స్ నందు పని చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. 20-40 వయస్సు జీతం 10వేలు Qly:8th ✆ 96034 63558. (చీరాల పరిసరవారికి ప్రాధాన్యత)

■ సెగ॥ గార్డ్స్, 12 గం. డ్యూటీ, పల్నాడు జిల్లా, పిడుగురాళ్ళ పరిసర ప్రాంతాలలో అర్జెంటుగా కావలెను. జీతం: 13,000/- + PF, ESI. సంప్ర॥ ✆ 94902 48039, 94903 80213

■ ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు టిఫిన్ మాస్టర్స్, టీమాస్టర్స్, అసిస్టెంట్స్, క్యాషియర్స్, వెయిటర్స్ (M/F) కావలెను. రూమ్+ భోజనం వసతి కలదు. ✆ 90008 49633

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్స్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్‌తో సంప్రదించండి. 90630 89238.

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ J.Group కంపెనీ హైదరాబాద్‌లో పని చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000 to 40,000/- + కమీషన్. Qualification: 10th, ఇంటర్, డిగ్రీ. ఫోన్: 9666688883.

■ శ్రీకృష్ణ హోమ్‌కేర్ (Govt. Reg.) Hyd లో వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయుటకు బేబికేర్, ఇంటి/వంటపనికి స్త్రీలు/పు॥ కావలెను (ఏజెంట్లకు మంచి కమీషన్) జీ: 15,000- 25000/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 9000448889.

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం, జీ: 16K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 7569955551, 9848571888.

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం16,000/- ✆ 96405 28899, 96406 48899

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (3 లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి గుంటూరు 97034 67843 97030 13015 92904 02000

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వారా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ ఎకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు ఫిష్ ఆంధ్రా లబ్ధిదారుల ఎంపిక

తాడికొండ: తుళ్ళూరు మండల పరిషత్ కార్యాలయంలో ఫిష్ ఆంధ్రా పథకం లబ్ధిదారుల ఎంపిక శనివారం నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్య అధికారి వీవీ ఆర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎంపిక కార్యక్రమం ఉంటుందని, దరఖాస్తుదారులు హాజరు కావాలని సూచించారు.

విజయ దుర్గకు విశేష పూజలు



ఫిరంగిపురం: విజయదుర్గా కాలనీలోని విజయదుర్గామాతకు మాఘశుద్ధ చతుర్దశి శుక్రవారం సందర్భంగా అర్చకులు రాజేంద్రశర్మ విశేషపూజలు చేశారు. ఉదయాన్నే దుర్గామాతకు పంచామృతాలు, గంధంతో అభిషేకాలు నిర్వహించి అష్టోత్తర, సహస్రనామార్చనలు చేశారు. భక్తుల గోత్రాలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.





జగనన్న విదేశీ విద్యా దీవెనకు యర్రబాలెం విద్యార్థి ఎంపిక

మంగళగిరి: జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంకు చెందిన విద్యార్థి బండి ఘన శ్యామ్ ఎంపికయ్యాడు. ఘన శ్యామ్ అమెరికాలోని న్యూయార్క్ యూనివర్సిటీ (ఎన్వైయూ)లో గత ఏడాది అడ్మిషన్ పొంది ఎంఎస్ డేటా సైన్స్ విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా ఘన శ్యామ్‌కు రూ.64 లక్షలను మంజూరు చేయగా శుక్రవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా బటన్ నొక్కి తొలి విడతగా రూ.16 లక్షలను ఖాతాకు జమ చేశారు. తన కుమారుడికి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఘన శ్యామ్ తండ్రి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. అందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువు మాత్రమేనని, కుమారుడు ఘన శ్యామ్‌ను బాగా చదివించాలని సూచించారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి గుంటూరు జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక కాగా వారిలో మంగళగిరి నియోజకవర్గ పరిధి యర్రబాలెంకు చెందిన విద్యార్థి ఘన శ్యామ్ ఎంపిక కావడం అభినందనీయమన్నారు.



ఎమ్మెల్యే ఆర్కేకు పూలమొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థి ఘన శ్యామ్ తండ్రి శ్రీనివాసరావు



బండి ఘన శ్యామ్

లారీ చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలో నివాసం ఉండే ఓ రౌడీ షీటర్ లారీ డ్రైవర్‌పై దౌర్జన్యం చేసి లారీని లాక్కెళ్లిన ఘటనపై పోలీసులు దొంగతనం కేసు నమోదు చేశారు. శుక్రవారం నిందితుడిని అరెస్ట్ చేశారు. సీఐ శేషగిరిరావు కథనం ప్రకారం మహానాడుకు చెందిన రౌడీషీటర్ పల్లెపు హరికృష్ణ జనవరి 22న తాడేపల్లి బైపాస్‌రోడ్డులో వెళ్తున్న లారీని కనకదుర్గ వారధి వద్ద అడ్డగించి లారీ డ్రైవర్‌పై దౌర్జన్యం చేసి తన సహాయకుడైన శ్రీనివాసరావు సాయంతో లారీని తీసుకువెళ్లి వేరే ప్రాంతంలో దాచిపెట్టారు. ఘటనపై లారీ యజమాని పులగం భాస్కరరెడ్డి 100కు సమాచారం ఇవ్వడంతో రాత్రి సమయంలో గస్తీ కాస్తున్న పోలీసులు లారీకి ఉన్న జీపీఎస్ ఆధారంగా విజయవాడ భవానీపురంలో ఉన్నట్లు గుర్తించారు. పోలీసుల రాకను గమనించిన హరికృష్ణ, శ్రీనివాసరావు అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి వేర్వేరు ప్రాంతాల్లో తిరుగుతున్న హరికృష్ణపై నిఘా పెట్టి తాడేపల్లి మహానాడు ప్రాంతంలో సంచరిస్తున్నాడని తెలుసుకుని అదుపులోకి తీసుకుని అతడిని కోర్టుకు హాజరుపరిచినట్లు సీఐ శేషగిరిరావు తెలిపారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన ఎస్ఐలు రమేష్, వినోద్, క్రైం సిబ్బంది కొండలరావు, శామ్యూల్‌రాజు తదితరులను అభినందించారు.

బాలామృతంపై అవగాహన

తాడేపల్లిరూరల్: మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని కేఎల్ రావు కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గంటా వేణు కుమారి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6 నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లలకు ప్రతినెలా 5 కిలోల బాలామృతం అందజేస్తున్నామని వివరించారు. బాలామృతంలో కాల్షియం, ఐరన్, విటమిన్స్, ఇతర పోషకాలు ఉంటాయని తెలిపారు. రోజూ పిల్లలకు 100 గ్రాముల బాలామృతం ఆహారంగా తినిపించడం వల్ల బరువు పెరుగుతారని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది వేణుకుమారి, ఆర్.వి. ఎస్.కుమారి, జి. సునీత, డి.కమలకుమారి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



బాలామృతం పంపిణీ చేస్తున్న సూపర్‌వైజర్ గంటా వేణుకుమారి

ల్యాప్‌టాప్‌ల చోరీ కేసులో విద్యార్థి అరెస్ట్



ల్యాప్‌టాప్‌ల చోరీకి పాల్పడిన తేతేల్ల శరణ్‌ను అరెస్ట్ చూపిస్తున్న సీఐ శేషగిరిరావు

తాడేపల్లిరూరల్: వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో చదువుతూ బయట నివాసముండే ఓ విద్యార్థి వ్యసనాలకు అలవాటు పడి తోటి విద్యార్థుల ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు చోరీ చేసిన ఘటనలో నిందితుడిని శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు సీఐ శేషగిరిరావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. కేఎల్ విశ్వవిద్యాలయంలో చదువుతూ బయట హాస్టల్‌లో నివాసముంటున్న ఇద్దరు విద్యార్థులు యూనివర్సిటీకి వెళ్లిన సమయంలో రూమ్ తాళాలు పగలగొట్టి, వేర్వేరు గదుల నుంచి రెండు ల్యాప్‌టాప్‌లను, ఒక కెమెరాను చోరీ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ ఘటనపై ఎస్ఐ నారాయణ , ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. బీటెక్ చదివే విద్యార్థి తేతేల్ల శరణ్ కుంచనపల్లి వద్ద ల్యాప్‌టాప్‌లు అమ్మేందుకు యత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. కాకినాడకు చెందిన శరణ్ వ్యసనాలకు అలవాటు పడి ఈ చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. అతని వద్ద ఉన్న రెండు ల్యాప్‌టాప్‌లను, కెమెరాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు సీఐ శేషగిరిరావు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మంగళగిరి: నగరంలోని కార్పొరేషన్ దుకాణ సముదాయం ఎదుట గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చనున్న నేపథ్యంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ డీఈఈ అక్కల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్కు రోడ్డు ప్రాంతంలోని విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

ఎల్‌జీ పూడి ఉప సర్పంచ్‌గా సుదర్శనం బుల్లెమ్మాయి

లచ్చన్నగుడిపూడి(తాడికొండ): తాడికొండ మండలం లచ్చన్నగుడిపూడి గ్రామ ఉప సర్పంచ్‌గా 5వ వార్డు సభ్యురాలైన సుదర్శనం బుల్లెమ్మాయి ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణాధికారి ఈవోఆర్డీ సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన నోటిఫికేషన్ మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమెను బలపరచడంతో ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల నిర్వహణాధికారి వెంకటేశ్వర్లు, సర్పంచ్ గునుగునూరి అలివేలమ్మ చేతుల మీదుగా అందజేశారు.







